సంపుటి :02 సంచిక :85 పేజీలు :05
వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com
Voice of the people

బుధవారం 14, మే 2025

ఉష్ణోగ్రతలు
కనిష్టం : 28
గరిష్టం : 38

# 31 మంది మావోయిస్టుల మృతి



- 18 మంది జవాన్లకు గాయాలు
- 450 మందుపాతరల గుర్తింపు, ధ్వంసం
- 214 బంకర్లను గుర్తించి ధ్వంసం చేశాం
- కర్రెగుట్టల్లో 20 రోజుల కూంబింగ్ పై పోలీసుల వెల్లడి

03

- ఉత్సవాలకు ముస్తాబైన కాళేశ్వర పుణ్యక్షేత్రం
- తొలిరోజు శ్రీమాధవానంద సరస్వతి ప్రత్యేక పూజలు
- సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం రేవంత్
- తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ఉత్సవాలు
- రోజుకు లక్షలాది మంది భక్తుల వస్తారని అంచనా
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్రప్రభుత్వం
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రులు శ్రీధర్ బాబు, కొండా సురేఖ

# త్రివేణి సంగమం

రేపటి సరస్వతి పుష్కరాలకు అంకురార్పణకు సర్వం సిద్ధం

## ఇక భక్త జనసంద్రం

02



పంట చేల గొంతు తాపి.. పసిరికలకు ఊపిరూలుది.. పసిడి పంటలకు ప్రాణం పోసి.. తెలంగాణ మాగాణికి ఆకుపచ్చని రంగులద్ది.. రైతు ఇంట సిరుల వర్షం కురిపించే గోదారమ్మను కొలిచే పండుగ మరోసారి వచ్చింది. కాళేశ్వరం చేరే నాటికి తనలో ప్రాణహితను కలుపుకొన్న గోదారి.. ఇక్కడ అంతర్వాహినిగా సరస్వతిని కలుపుకొన్నది. అలా మూడు నదులు కలిసిన చోటే ఈ త్రివేణి సంగమం. ఇక్కడే ముక్తీశ్వరుడు మూర్తీభవించాడు. 12 ఏళ్లకోసారి ఇక్కడ పుష్కర వేడుకలకు జరుగుతాయి. కాళేశ్వర పుణ్యక్షేత్రం అనాదిగా దక్షిణ కాశీగా వెలుగొందుతున్నది. ఇక్కడి గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమం వద్ద గురువారం తెల్లవారుజామున శ్రీగురు మదనాంద సరస్వతి పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ చేయనున్నారు. సాయంత్రం ప్రధాన ఘాట్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి మహాబలిపురం నుంచి తీసుకొచ్చిన 17 అడుగుల ఏకశిల సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అక్కడి మొదలు ఇక భక్తులు కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకుని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించనున్నారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి



# సింగరేణికి 'సమ్మె' పోటు

- నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకు ఈ నెల 20న టోకెన్ స్ట్రైక్
- సంస్థకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్
- కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలుకూ... కార్మికులను సమాయత్తం చేస్తున్న జేఏసీ నేతలు

05

- కొద్ది నెలల నుంచి అందని మెయింటెనెన్స్ నిధులు
- ఎస్ హెచ్ ఓల పై ఆర్థిక భారం
- సరెండర్ లీవ్, మెడికల్ బిల్స్ సైతం పెండింగ్
- చొరవ చూపుతుందని పోలీసు అధికారుల సంఘంపై ఆశ




ఠాణాల నిర్వహణకు

# నిధుల కొరత!

తెలంగాణ పోలీసులకు దేశంలో నెంబర్ వన్ అనే పేరు ఉంది. శాంతి భద్రతల పరిరక్షణలో తమదైన ప్రత్యేకతను చాటుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో పోలీసు శాఖకు ఆధునాతన వాహనాలను సమకూర్చింది. పోలీసు స్టేషన్ల నిర్వహణకు నెల నెలా నిధులు కేటాయించేందుకు నిర్ణయించింది. స్థాయిని బట్టి ప్రతి నెల ఒక్కో పోలీస్ స్టేషన్ కు రూ.25వేల నుంచి రూ.75 వేల వరకు ఇవ్వటానికి ఉత్తర్వులు విడుదల చేసింది. అయితే గత జనవరి నుంచి పోలీసు స్టేషన్ల నిర్వహణకు నెల నెలా ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆగిపోయినట్లు తెలిసింది. దీంతో పోలీసు స్టేషన్ల నిర్వహణ ఎస్ హెచ్ ఓలకు ఆర్థిక భారంగా మారినట్లు తెలుస్తుంది. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. —అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్

05


# వావ్!



## ఓరుగల్లు వైభవానికి ఫిదా అయిన అందాల భామలు

- చారిత్రక నగరంలో ప్రపంచ సుందరీమణుల పర్యటన
- రెండు గ్రూపులుగా వచ్చిన 57 మంది ప్రతినిధులు
- హనుమకొండ, వరంగల్ ను సందర్శించిన అమెరికా ఖండానికి చెందిన సుందరీమణులు
- హరిత కాకతీయ వద్ద మహిళలతో కలిసి బతుకమ్మలతో ఆట పాట
- వేయిస్తంభాల గుడి, వరంగల్ కోటను చూసి ఆశ్చర్యం
- రామప్పను సందర్శించిన యూరప్ దేశాల అందాల భామలు
- పేరిణి, గుస్సాడీ కూచిపూడి నృత్యాలతో ఆహ్వానం
- కాకతీయుల కళా వైభవాన్ని వీక్షించిన మిస్ వరల్డ్ పోటీదారులు
- ప్రత్యేకతలను వివరించిన ప్రభుత్వ ప్రతినిధులు
- సుందరీమణుల పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు

03



# ప్రజల రుణం, కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను

- కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూర్, అక్షర దర్బార్: ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఏ రోజు మర్చిపోనని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.బుదవారం ఆత్మకూరు మండలం ఆగ్రహంపాడ్ సమ్మక్క సారలమ్మ గద్దె వద్ద గల GRS ఫంక్షన హాల్ లో ఆత్మకూర్, దామెర మండలాల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ అబ్జర్వర్ మక్సుధ అహ్మద్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని మర్చిపోను అని,కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. నియోజకవర్గంలో రాబోయే కాంగ్రెస్ పార్టీ కమిటీ కమిట్మెంట్ తో పనిచేసే నాయకత్వాన్ని ప్రోత్సహించండి అని,కాంగ్రెస్ పార్టీయే నా గ్రూపు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పదవైన, ప్రజా ప్రతినిధి పదవి అయినా పార్టీకి ప్రజలకు సేవ చేయాలని, బాధ్యత గా నిర్వహించే నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రూపులు పెట్టవద్దు అని, కష్టపడ్డా కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని అన్నారు.2017కు ముందు నుండి పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీ లో కష్టపడ్డ వారికి బ్లాక్ అద్యక్షులు, మండల, వార్డు,గ్రామ అధ్యక్షులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో దామెర, ఆత్మకూరు మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# త్రివేణి సంగమం ఇక భక్త జనసంద్రం

**పంట చేల గొంతు తాపి.. పసిరికలకు ఊపిరూలుది.. పసిడి పంటలకు ప్రాణం పోసి.. తెలంగాణ మాగాణికి ఆకుపచ్చని రంగులద్ది.. రైతు ఇంట సిరుల వర్షం కురిపించే గోదారమ్మను కొలిచే పండుగ మరోసారి వచ్చింది. కాళేశ్వరం చేరే నాటికి తనలో ప్రాణహితను కలుపుకొన్న గోదారి.. ఇక్కడ అంతర్వాహినిగా సరస్వతిని కలుపుకొ న్నది. అలా మూడు నదులు కలిసిన చోటే ఈ త్రివేణి సంగమం. ఇక్కడే ముక్తీశ్వరుడు మూర్తీభవిం చాడు. 12 ఏళ్లకోసారి ఇక్కడ పుష్కర వేడుకలకు జరుగుతాయి. కాళేశ్వర పుణ్యక్షేత్రం అనాదిగా దక్షిణ కాశీగా వెలుగొందుతున్నది. ఇక్కడి గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమం వద్ద గురువారం తెల్లవారుజామున శ్రీగురు మదనాంద సరస్వతి పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి పుష్కరాలకు అంకురార్పణ చేయనున్నారు. సాయంత్రం ప్రధాన ఘాట్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి మహాబలిపురం నుంచి తీసుకొచ్చిన 17 అడుగుల ఏకశిల సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అక్కడి మొదలు ఇక భక్తులు కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకుని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించనున్నారు.**

**అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని కాళేశ్వర పుణ్యక్షేత్రంలో గురువారం నుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నది. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదులు ఇక్కడ కలుస్తున్నందున పుష్కరానికి ఒకసారి సరస్వతి పుష్కరాలు జరుగుతాయి. పుష్కరాల సమయంలో నదీ స్నానమాచరించడం, దానధర్మాలు చేయడం, పితృతర్పణాలు చేస్తే మోక్షం కలుగుతుందని ధర్మశాస్త్రాలు చెప్తున్నాయి. కాళేశ్వరం ముక్తీశ్వర ఆలయంలో శివపూజ, సరస్వతి దేవి ఆరాధన చేస్తే ఐష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. తొలిరోజు శ్రీగురు మదనాంద సరస్వతి పీఠాధిపతి శ్రీమాధవానంద సరస్వతి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. సాయంత్రం సీఎం రేవంత్రెడ్డి ఏకశిల సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. పుష్కరాలకు కూడా లక్షలాది భక్తులు తరలివస్తారని అంచనా వేసిన అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. రూ.40 కోట్లతో త్రివేణి సంగమం వద్ద అభివృద్ధి పనులను చేపట్టారు. దక్షిణ భారతదేశంలో కేవలం కాళేశ్వరంలోనే సరస్వతి పుష్కరాలు జరుగుతున్నాయి. ఉమ్మడి పాలనలో చివరి సారి 2013లో ఇక్కడ పుష్కరాలు జరిగాయి. నాడు సుమారు 20 లక్షల మంది భక్తులు పుణ్యస్నానమాచరించారు. మళ్లీ ఇప్పుడు సరస్వతీ పుష్కరాలు నిర్వహిస్తున్నారు. గతంలో కంటే రెట్టింపుగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని సర్కార్ అంచనా వేస్తున్నది. పుష్కరాలకు తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 50 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు.

**- వరుసగా కార్యక్రమాలు ఇలా..**

ఈ నెల 17న తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి, మే 18న పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామి పుష్కర స్నానం ఆచరిస్తారు. మే 19న నాసిక్ త్రయంబకేశ్వర్లోని మహామండలేశ్వర్ ఆచార్య సంవిదానంద సరస్వతి మహారాజ్, 23న హంపి విరుపాక్ష పీఠాధిపతి విద్యారణ్య భారతిస్వామి పుష్కరస్నానం చేయనున్నారు. సరస్వతి పుష్కరాల్లో కాశీ నుంచి వచ్చే పురోహితులు ప్రత్యేక హారతి, హోమాలు నిర్వహిస్తారు.

## పుష్కరాల ప్రాశస్త్యం..

**జ్యోతిష్య శాస్త్రాల అనుగుణంగా నవగ్రహాల గమన బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించిన సంవత్సరంలో సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. దాని ప్రకారం ఈ ఏడాది మే 15 నుంచి 12 రోజుల పాటు ఈ సరస్వతీ పుష్కరాల మహా క్రతువు జరుగుతుంది. ఇప్పటికే మే 15న సూర్యోదయం నుంచి మే 26 వరకు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారైంది. దేశంలో ప్రాశస్త్యం ఉన్న 12 నదులకు పుష్కరాలు జరగడం సంప్రదా యంగా వస్తోంది. దేశంలో 12 ఏళ్లకు పుష్కరాలు జరిగే 12 నదుల్లో సరస్వతి నది కూడా ఒకటి. ప్రాణహిత, గోదావరి నదుల సంగమం అయిన కాళేశ్వరంలో అంతర్వాహినిగా సరస్వతి కలుస్తుంది. కాళే శ్వరం మీదుగా ప్రవహిస్తున్న గోదావరిలో మహారాష్ట్ర మీదుగా ప్రవహించే ప్రాణహిత నది కలుస్తుంది. రెండు నదులు సంగ మించిన చోట సరస్వతి అంతర్వాహిని నది ఉద్భ విస్తుందని పురాణాలు చెబుతున్నాయి. సరస్వతి పుష్కరాలు దక్షిణాదిలో మన రాష్ట్రంలోనే జరుగుతున్నాయి. అలాగే ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని బద్రీనాథ్, ఉత్తరప్రదేశ్లోని గంగ, యమున, సరస్వతీ నదుల సంగమ స్థానంగా భావించే ప్రయాగ్ రాజ్, గుజరాత్లోని సోమనాథ్, రాజస్థాన్లోని పుష్కర్లోనూ పుష్కరాలు జరుగనున్నాయి.**



**- భక్తుల సౌకర్యార్థం వెబ్ పోర్టల్**

పుష్కరాల పూర్తి సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్, యాప్ ను దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. పుష్కరాలకు వచ్చే భక్తులు హెలీకాప్టర్లో ఆహ్లాదంగా విహరించేందుకు జాయ్ రైడ్లను ఏర్పాటు చేస్తోంది. నది ఒడ్డున 10 అడుగుల సరస్వతి విగ్రహం, అరచేతుల్లో తాళపత్ర గ్రంథాల నిర్మాణం ఈ పుష్కరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే పానవట్టంపై రెండు శివలింగాలు (కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి) ఉన్న పుణ్యక్షేత్రం కాళేశ్వరం ఒక్కటే కావడం విశేషం. తెలంగాణలోనే మొదటిసారిగా కాళేశ్వరంలో కాశీ పండితులతో త్రివేణి సంగమ తీరానికి హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

**- పటిష్ట బందోబస్తు..**

పుష్కరాల్లో 1,678 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. వీరు సెక్టార్ల వారీగా విధులు నిర్వర్తించనున్నారు. బందోబస్తులో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు. ఎన్సీసీ విద్యార్థుల సేవలను సైతం వినియోగించుకునేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని మహదేవపూర్ సీఐ రామచందర్ రావు తెలిపారు.

## భక్తుల కోసం ఆర్టీసీ సర్వీసులు

**సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సు సర్వీసులు ఏర్పాటు చేసింది. హైదరాబాద్, హనుమకొండ నుంచి పరకాల, భూపాలపల్లి, మంథని, జనగామ, తొర్రూరు, నర్సంపేట, మహబూబాబాద్ డిపోల నుంచి ప్రయాణికుల రద్దీకనుగుణంగా బస్సు సర్వీసులు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసింది. హనుమకొండ నుంచి కాళేశ్వరానికి పెద్దలకు ఎక్స్ ప్రెస్ రూ.250, పిల్లలకు రూ.140, ఎలక్ట్రిక్ ఎక్స్ ప్రెస్ బస్సుల్లో పెద్దలకు రూ.260, పిల్లలకు రూ.150, డీలక్స్ బస్సుల్లో పెద్దలకు రూ.290, పిల్లలకు రూ.160, ఎలక్ట్రిక్ డీలక్స్ బస్సుల్లో పెద్దలకు రూ.310, పిల్లలకు రూ.180. సూపర్ లగ్జరీ బస్సుల్లో పెద్దలకు రూ.330, పిల్లలకు రూ.190, ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల్లో పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.210, రాజధాని బస్సుల్లో పెద్దలకు రూ.420, పిల్లలకు రూ.330, గరుడ ప్లస్ బస్సుల్లో పెద్దలకు రూ.500, పిల్లలకు రూ.380 -నిర్ణయించింది. నర్సంపేట, మహబూబాబాద్, తొర్రూరు, జనగామ, భూపాలపల్లి, పరకాల, హైదరాబాద్ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చార్జీలు ధరలు నిర్ణయించినట్టు తెలిపారు. సాధారణ బస్సుల టికెట్ ధర కంటే 1.5 రెట్లు చార్జీ పెంచింది.**



# మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



అక్షర దర్బార్ భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి అమ్మమ్మ దొండపాటి లక్ష్మి ఇటీవల అనారోగ్యానంతో మృతిచెందగా విషయం తెలుసుకుని స్వగ్రామం మంథని నియోజకవర్గం మల్హర్ రావు మండలం నాచారం గ్రామానికి వెళ్లి వీసం భరత్ రెడ్డి కుటుంబాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం పరామర్శించారు. కార్యక్రమాంలో భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కటకం జనార్దన్ మరియు కెటిఆర్ సేన నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మాణిదీప్ రావు ,జిల్లా నాయకులు పిన్నింటి శ్రీనివాస్ రావు గారు ,పట్టణ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు ,గండ్ర యువసేన జిల్లా నాయకులు శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి పరామర్శ



అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని కంటాయపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పల్లె దేవమ్మ పెద్ద కుమారుడు పల్లె యాకయ్య అనే గీత కార్మికుడు ఇటీవల తాటిచెట్టు పైనుండి పడి చికిత్స పొందుతూ మరణించారు. బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎర్రబెల్లి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాస రావు, మండల నాయకులు మయూరి వెంకన్న, మాజీ సర్పంచులు నరేడ్ల శ్రీపాల్ రెడ్డి, పల్లె సర్వయ్య, లకిడి శ్రీధర్ రెడ్డి, పల్లె యాకన్న (రాజ్), తొర్రూరు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు.





# వావ్..!

## ఓరుగల్లు అందాలకు అందాల భామలు ఫిదా

- చారిత్రక ఓరుగల్లులో అందాల భామల పర్యటన
- రెండు గ్రూపులుగా వచ్చిన 57 మంది ప్రతినిధులు
- హనుమకొండ, వరంగల్ ను సందర్శించిన అమెరికా ఖండానికి చెందిన సుందరీమణులు
- హరిత కాకతీయ వద్ద మహిళలతో కలిసి బతుకమ్మలతో ఆట పాట
- వేయిస్తంభాల గుడి, వరంగల్ కోటను చూసి ఆశ్చర్యం
- రామప్పను సందర్శించిన యూరప్ దేశాల అందాల భామలు
- పేరిణి, గుస్సాడీ కూచిపూడి నృత్యాలతో ఆహ్వానం
- కాకతీయుల కళా వైభవాన్ని వీక్షించిన మిస్ వరల్డ్ పోటీదారులు
- ప్రత్యేకతలను వివరించిన ప్రభుత్వ ప్రతినిధులు
- సుందరీమణుల పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు

అక్షరదర్బార్, వరంగల్ : హెరిటేజ్ టూర్ లో భాగంగా అందాల భామలు బుధవారం చారిత్రక ఓరుగల్లును సందర్శించారు. రెండు గ్రూపులుగా వరంగల్ నగరానికి చేరుకున్న 57 మంది ప్రతినిధులు రెండు ప్రాంతాల్లో పర్యటించారు. హనుమకొండ, వరంగల్ పర్యటనకు అమెరికా ఖండానికి చెందిన 22 దేశాల మిస్ వరల్డ్ పోటీ దారులు సాయంత్రం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ కు చేరుకున్నారు. ఇక్కడ వీరికి మహిళలు బతుకమ్మలు, మేళతాళాలతో స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి ప్రావిణ్య, డా సత్యశారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, మున్సిపల్ కమిషనర్ అశ్వినితానాజీ వాకడే తదితరులు మిస్ వరల్డ్ పోటీదారులకు ఆహ్వానం పలికారు. తర్వాత సుందరీమణులు హనుమకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. అనంతరం వరంగల్ లోని ఫోర్ట్ వరంగల్ కు చేరుకున్నారు. ఓరుగల్లు చారిత్రక వైభవాన్ని వీక్షించారు. కాకతీయులనాటి సాంస్కృతి, సాంప్రదాయాలు, చరిత్రపై అధ్యయనం చేశారు. వావ్.. అద్భుతం అంటూ వైభవాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారు. ఆ తర్వాత హనుమకొండ లోని హరిత కాకతీయ హోటల్ కు చేరుకుని అందాల భామలు రాత్రి హైదరాబాద్ కు బయలుదేరారు.

**- రామప్పకు యూరప్ టీమ్**

అలాగే వరల్డ్ హెరిటేజ్ స్టేట్ గా గుర్తింపు పొందిన ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని రామప్పను 35 దేశాలకు చెందిన యూరప్ టీమ్ లోని సుందరీమణులు సందర్శించారు. రామప్ప వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా ఎస్పీ శబరీష్ తదితరులు సుందరిమణులకు స్వాగతం పలికారు. రామప్పలో అందాల భామలు కూచిపూడి, పేరిణి నాట్యం, గిరిజన నాట్య ప్రదర్శనలను, లేజర్ షో, లైటింగ్ షో తిలకించారు. ఇక్కడ మిస్ వరల్డ్ పోటీదారుల గ్రూప్ ఫొటో షూట్ జరిగింది. ఆ తర్వాత రామప్ప నుంచి హైదరాబాద్ కు బయలుదేరారు. సుందరీమణుల పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.






# 31 మంది మావోయిస్టుల మృతి

- 18 మంది జవాన్లకు గాయాలు
- 450 మందుపాతరల గుర్తింపు, ధ్వంసం
- 214 బంకర్లను గుర్తించి ధ్వంసం చేశాం
- కర్రెగుటల్లో 20 రోజుల కూంబింగ్ పై పోలీసుల వెల్లడి

అక్షరదర్బార్, బీజాపూర్: కర్రెగుటల్లో ఇరవై రోజుల కూంబింగ్ వివరాలను పోలీసులు బుధవారం ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ లో వెల్లడించారు. సీఆర్పీఎఫ్ డీజీ, ఛత్తీస్ గడ్ డీజీపీ మీడియా సమావేశంలో మాట్లాడారు. కర్రెగుట్టల్లో ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ నిర్వహించాం. గత 20 రోజుల కూంబింగ్ లో 31 మంది మావోయిస్టులు చనిపోయారని ప్రకటించారు. కర్రెగుట్ట కూంబింగ్ లో 18 మంది జవాన్లు గాయపడ్డారు. దాదాపు 450 మందుపాతరలను గుర్తించాం. చనిపోయిన మావోయిస్టులపై రూ.1.72 కోట్ల రివార్డులు ఉన్నాయి. కర్రెగుట్టలో మొత్తం 214 బంకర్లను గుర్తించి ధ్వంసం చేశాం. బంకర్లలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బంకర్లలో 12 టన్నుల ఆహార పదార్థాలను గుర్తించామని వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం వరకు తెలంగాణ- ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని కర్రెగుటల్లో 20 రోజులపాటు కూంబింగ్ జరిగిన విషయం తెలిసిందే.

# జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల




అక్షర దర్బార్, కేసముద్రం : మే 18న కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ సాయి గార్డెన్లో జరిగే సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్, సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలి యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్, చొప్పరి శేఖర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సంస్కరణ పేరుతో చట్టాలను సవరించి కార్మికుల శ్రమను అప్పనంగా దోచుకునేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తోందని వాపోయారు. కేసముద్రంలో జరిగే జిల్లా మహాసభలలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు వడ్డే బోయిన లక్ష్మీనరసయ్య, రాజబోయిన శ్రీను, నరముల యాకయ్య, బిచ్చు, రాజు, యాకయ్య, రెంటాల వెంకన్న, నగేష్, తాటికాయల యాకయ్య, గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

**- పర్యవేక్షిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు. బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయండి : ఎమ్మెల్యే గండ్ర



అక్షర దర్బార్ మొగుళ్లపల్లి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలగం కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. గురువారం మొగుళ్ళపల్లి మండలం లోని అమ్మ గార్డెన్స్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో పాటు సంస్థాగత నిర్మాణ సన్నాహక పరిశీలకులుగా ఇనుగాల వెంకటరామిరెడ్డి, లింగాజీ పాల్గొనగా. సభాధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయితే ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి , పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి. చిట్యాల ఏఎంసి చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగా రావు, మాజీ పిఎస్ సిఎస్ చైర్మన్ నరహరి బక్కిరెడ్డి తక్కలపల్లి రాజు కేతరాజు రమేష్ చిలుకూరి దేవేందర్ రెడ్డి గూడూరి రఘుపతి రెడ్డి ద్యాగా రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## మాటలు ఘనం..

# చేతలు శూన్యం

- కేసముద్రం అభివృద్ధిపై కోతలు
- సర్కార్ ఏర్పడి ఏడాది దాటినా కదలని యంత్రాంగం
- మున్సిపాలిటిగా మారినా ఎక్కడి గొంగలి అక్కడే
- ఆస్పత్రి విస్తరణ,అంతర్గత రోడ్లు లేక ప్రజల ఇక్కట్లు
- ప్రభుత్వ సలహాదారు సొంత ప్రాంతంలోనే వెనుకబాటు

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా కేసముద్రం మండల పరిస్థితి మారింది.ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టుగా నేతల మాటల్లో కేసముద్రం అభివృద్ధి ఘణంగా ఉంది.కానీ వాస్తవంలో మాత్రం ఎప్పటి కథే కండ్లల్లో అవుపడుతోంది.సీఎం వెంట ముఖ్య సలహాదారుగా ఉన్నటువంటి వేం నరేందర్ రెడ్డి సొంత ప్రాంతంలోనే ఈ దుస్థితి ఉండటం అనేక విమర్శలకు ఆరోపణలకు తావిస్తోంది.మండలానికి ఎన్నో అభివృద్ధి పనులు సాంక్షన్ అయిన కార్యరూపంలో మాత్రం కనబడటం లేదు.గత ప్రభుత్వం మొదలు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ వరకు అందరూ కేసముద్రంపై వరాలు కురిపించిన వారే తప్పా కార్యరూపం దాల్చడంలో నేతలు విఫలం అవుతూనే ఉన్నారు

### - పేరుకే మున్సిపాలిటీ

గత పదేళ్లుగా మున్సిపాలిటీ చేస్తామని పబ్బం గడిపిన బీఆర్ఎస్ తన హయంలో చేయలేకపోయింది.ఆకరికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసముద్రాన్ని మున్సిపాలిటిగా మార్చింది.అయితే మండల కేంద్రానికి మంజూరైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. మున్సిపాలిటిగా మారిన కేసముద్రానికి శాశ్వత పురపాలక సంఘం కార్యాలయం లేదు.మున్సిపల్ సేవలపై స్థానిక ప్రజలకు అవగాహన లేదు.దీంతో ప్రజలు వారి సమస్యలపై అటు మున్సిపాలిటీని సంప్రదించాలా.. గ్రామ పంచాయతీ సిబ్బందిని సంప్రదించాలా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఆగమాగం గందరగోళంగా మున్సిపల్ ఆఫీస్, నిర్వహణ కార్యకలాపాలు మారాయి.

### - అధ్వానంగా రోడ్లు...

కేసముద్రం మండలాన్ని అంతర్గత రోడ్ల సమస్య వెంటాడుతూనే ఉంది. మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా ఉన్నాయి. ఈ కారణంగా.. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రోడ్లపై అధికారులు కూడా దృష్టి పెట్టడం లేదు. స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం ప్రయాణం చేస్తున్నా రహదారుల సమస్యలపై కనీసం గలం విప్పింది లేదు.

### - జాడపత్తలేని ఫైర్ స్టేషన్...

మండలంకు మంజూరైన అగ్నిమాపక కేంద్రం ఇవాళ్టికి కార్యరూపం దాల్చలేదు. మండలానికి ఒక్కటి కూడా అగ్నిమాపక వాహనాలు రాలేదు. రెండేళ్ల క్రితం ఓ గోదాంలో పత్తి,ఓ మిల్లులో ధాన్యం మొత్తం అగ్గిలో బుగ్గి అయ్యింది. మానుకోట నుంచి ఫైర్ సిబ్బంది వచ్చే వరకు ఘటనాస్థలంలో జరగాల్సిన నష్టం జరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఫైర్ స్టేషన్ ని కేసముద్రంకు మంజూరు చేసినా అడుగులు ముందుకు పడటం లేదు.

### - డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ

మండలానికి ఇటీవల రేవంత్ సర్కార్ డిగ్రీ కాలేజీ మంజూరు చేసింది. తొలి బ్యాచ్ కూడా ప్రస్తుతం పరీక్షలకు సన్నద్ధం అవుతోంది. అటు పాలిటెక్నిక్ కాలేజీ కూడా మంజూరు అయింది. అయితే వీటిలో వసతులు కరువయ్యాయి. విద్యార్థులకు ఉండాల్సిన కనీస సౌకర్యాలు తాత్కాలికంగా తీసుకున్న బిల్డింగులలో లేవు. ఒక ఏడాదిలో కొత్త భవనం పూర్తి చేస్తారని మండల ప్రజలు ఆశించినప్పటికీ ఆశలు అడియాశలే అయ్యాయి. పాలిటెక్నిక్ కళాశాల పేరుకు మంజూరు అయ్యింది కానీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదు. మండల కేంద్రంలో శాశ్వతంగా డిగ్రి కాలేజీ ఏర్పాటుకు భూమిని సేకరించే పనులు కూడా ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలకు వసతులు కల్పించి, శాశ్వత బిల్డింగ్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### - సెంట్రల్ లైటింగ్ ఎక్కడా..?

కేసముద్రం పట్టణ కేంద్రంలో సుమారు రూ.30కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నెలలు గడుస్తున్నా సెంట్రల్ లైటింగ్ పనులు మొదలు పెట్టలేదు. కాంట్రాక్టరే ఖరారు కాలేదని సమాచారం. సెంట్రల్ లైటింగ్ లేక ప్రజలు తిప్పలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేయాలన్నా పరిస్థితులు ఇబ్బందికరంగా మారాయి. మంజూరైన సెంట్రల్ లైటింగ్ పనులు ఎందుకు ప్రారంభించడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు.

### విద్యుత్ సబ్ స్టేషన్ల పరిస్థితి ఏంటి?

కేసముద్రానికి రెండు విద్యుత్ సబ్ స్టేషన్ లు మంజూరయ్యాయి. ప్రతిపాదనలు వచ్చిన నిర్మాణ పనులు మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పనులు ముందుకు సాగడం లేదు.విలేజ్ కేసముద్రం ఉప్పరపల్లి గ్రామానికి రెండు విద్యుత్ సబ్స్టేషన్లు మంజూరు అయి నెలలు గడుస్తుంది. కానీ నేటి వరకు నిర్మాణ పనులు జరగడం లేదు.

### - పనులు ముందుకు సాగేనా..?

ముఖ్యమంత్రి సలహాదారుగా వేం నరేందర్ రెడ్డి తన సొంత ప్రాంతంపై మక్కువతో వివిధ అభివృద్ధి పనులను మంజూరు చేస్తున్నప్పటికీ.. ఎక్కడో అధికారుల లోపం, స్థానిక లీడర్ల సమన్వయం లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదనే టాక్ లోకల్ గా వినిపిస్తోంది. సొంత పార్టీ నేతలే విమర్శలు ఎక్కుపెడుతున్నారంటే ఆలోచించాల్సిన విషయం. మాటలకే పరిమితం కాకుండా.. మాటలను చేతల్లో చూపించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే కేసముద్రంకి మంజూరైన వివిధ అభివృద్ధి కార్యక్రమాల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజాలు కోరుతున్నారు.

## దిక్కులేని ఆస్పత్రి విస్తరణ..

50 పడకల ఆస్పత్రి కేసముద్రానికి మంజూరుకాగా.. ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. కనీసం ఆస్పత్రి విస్తరణకు స్థలం సేకరణ కానీ, శంకుస్థాపన పూజలు కానీ జరగలేదు. హాస్పటల్ నిర్మాణానికి టెండర్లను ఖరారు అయిన నిర్మాణ పనుల జాడేలేదు.దీంతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవరం అయితే.. తప్పకుండా మానుకోట లేదా వరంగల్, ఖమ్మం, తప్పితే హైదరాబాద్ కి తరలాల్సిన పరిస్థితి ఏర్పడింది.చిన్నపాటి యాక్సిడెంట్ అయినా కూడా లోకల్ ఆర్ఎంపీల వద్దకే వెళ్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రి దగ్గరపట్లో లేక మండల ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొటున్నారు. ఆస్పత్రి విస్తరణకు ఎప్పుడు చర్యలు తీసుకుంటారనేది క్లారిటీ లేదు. కనీసం మండల స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ సమస్యపై దృష్టిపెట్టని పరిస్థితి నెలకొంది.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**డీసీఓ వాల్యా నాయక్**

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని సహకార సంఘం జిల్లా డిసిఓ వాల్యా నాయక్ కొనుగోలు కేంద్రాల ఇంఛార్జ్ లను ఆదేశించారు. బుధవారం ఆయన తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్పు మొండయ్యతో కలిసి మండలంలోని ఎడ్లపల్లి, కొండంపేట, కొయ్యూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారం రోజుల్లో డబ్బులు పడేలా చూడాలన్నారు. రైతులు ధాన్యం విక్రయించిన వెంటనే ట్రక్ సిట్ ఇవ్వాలన్నారు. అకాల వర్షాలు వస్తున్నందున కొలుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలిపారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇన్ చార్జీలు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఈఓ సంతోష్, పీఏసీఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# దళిత ఎంపీపై వివక్ష తగదు



అక్షర దర్బార్, కాటారం:ప్రభుత్వ ప్రజల సొమ్ముతో నిర్వహిస్తున్న కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల స్వాగత ఫ్లెక్సీలు కటౌట్ లలో దళిత జాతికి చెందిన గడ్డం వంశీ గారి ఫోటోలు దేవాదయ శాఖ పెట్టకపోవడం దళిత జాతిని అవమానపరచడమేనని దళిత సంఘ నాయకుడు జక్కు శ్రావణ్ ఓ ప్రకటన ద్వారా ఆరోపించారు. ఈ శ్రావణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నామని మైకుల్లో ఊదరగొట్టే మంత్రి శ్రీధర్ బాబు కు ఫ్లెక్సీ లలో కటౌట్ లలో గడ్డం వంశీ గారి ఫోటో పెట్టకుండా అవమానపరచడం మంత్రికి తగదన్నారు. ప్రజల సొమ్ముతో నిర్వహించే కార్యక్రమానికి మంత్రిగారికి నచ్చిన వారి ఫోటోలను మాత్రమే పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ వ్యవహారం కాదని దళిత జాతి నంతటిని చిన్న చూపుతో చూడడమేనని ఇలాంటి చర్యలు దళితుల పట్ల వ్యవహరించడం సబబు కాదని మరొకసారి ఈ పద్ధతిని కొనసాగిస్తే ప్రత్యక్షంగా వారి విలువను కోల్పోతారన్నారు. ప్రోటోకాల్ పాటించాలని లేనియెడల దళిత నాయకుడు గడ్డం వంశీ గారి కోసం పార్టీలకతీతంగా పోరాటం చేయుటకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# జూన్ 2 నుంచి రెవెన్యూ సదస్సులు

**– రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

అక్షర దర్బార్, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవమైన వచ్చే నెల 2వ తేదీ నుంచి భూ భారతి చట్టంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత పది సంవత్సరాల్లో రాష్ట్రంలో పేరుకుపోయిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో గత నెల 14వ తేదీన భూ భారతి చట్టాన్ని ప్రారంభించామన్నారు. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఈ నెల 5 నుంచి 30 వరకు 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని నిర్ణయించినట్లు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.


# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్ ,ఖానాపూరం : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం ఖానాపురం మండలం బుధరావుపేట్ లో శ్రీవెంకటేశ్వర దేవాలయం ముఖ ద్వార తోరణంను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### చిన్నారికి ఆశీర్వాదాలు

అక్షర దర్బార్ ,దుగ్గొండి@ మండలంలోని స్వామి రావు పల్లి గ్రామానికి చెందిన రాజు ప్రియాంక దంపతుల కూతురు వైష్ణవి నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కరెంట్ షాక్ తో ఆవు మృతి

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : విద్యుత్ ఘాతంతో జెర్సీ ఆవు అక్కడికక్కడే మృతి చెందిందిన సంఘటన బుధవారం తెల్లవారు జామున మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో సంభవించింది స్థానికుల కథనం ప్రకారం ఈదురు గాలులతో ఉరుములు మెరుపులతో కురిసిన అకాల వర్షంలో రైతు మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన పడిదల బాపురావు ఇంటినుండి దగ్గరలోని విద్యుత్ పోల్ నుండి సర్వీస్ వైర్ ఈదురు గాలులకు మధ్యలో తెగి జెర్సీ అవుమీదపడి విద్యుత్ ప్రసరణ జరగడంతో.రైతు పడిదల బాపురావు కు చెందిన 60 వేల విలువగల జెర్సీ ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ షాక్ గురై ఆవు చనిపోయిన రైతును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



# బాలవికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి



అక్షరదర్బార్, నర్సంపేట : బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస వాటర్ ప్లాంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుచ్చకాయల కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డు 1వ వార్డు పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో బాలవికాస సహకారంతో ఏర్పాటు చేసిన చేతి పంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స్ కాలనీలో గత 14 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు మంచినీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు కందికట్ల వీరేష్ న్యాయవాది సహకారంతో బాలవికాస వారిని కలిసి దరఖాస్తు చేసుకోగా స్పందించిన బాలవికాస సంస్థ కారల్ మార్క్స్ కాలనీలో చేతిపంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాలవికాస వాటర్ ప్లాంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు, బాలవికాస చేతి పంపుల జిల్లా ఇంచార్జ్ మామిడాల ప్రశాంత్ గౌడ్, కందికట్ల వీరేష్, దొమ్మటి. సంతోష్ ,కాలనీవాసులు ఆరిఫ్, గుజ్జుల శివ ,పెండ్యాల మల్లేష్, పులిపాక రాజేష్ రవళి ,ముప్పారపు రాజు, బాబా, ఈసంపల్లి మల్లేష్, కుక్కల నరసమ్మ శ్రీను ,కోటి, చాంద్ బి, హసీనా గుజ్జుల వెంకన్న ,సాంబార్ సునీత ,పోశాలు ,మైరూ నిషా,జ్యోతి, నాగమణి ,గణేష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు

# సింగరేణికి 'సమ్మె' పోటు

- నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకు ఈ నెల 20న టోకెన్ స్ట్రైక్
- సంస్థకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్
- కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలుకూ... కార్మికులను సమాయత్తం చేస్తున్న జేఏసీ నేతలు

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

సింగరేణి పరిధిలోకి కొత్త గనులు తీసుకురావాలని సింగరేణి కార్మిక వర్గం నుంచి డిమాండ్ వినిపిస్తున్నది. అలాగే కార్మికులకు చేటు చేసే నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని కార్మికులు యాజమాన్యాన్ని కోరుతున్నారు. తమకు కనీస వేతనాలు అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులను విజ్ఞప్తి చేస్తున్నారు. డిమాండ్ల సాధనకు కార్మికులు యావత్ దేశవ్యాప్తంగా ఈ నెల 20న సమ్మె చేయనున్నారు. దీనిలో భాగంగా సింగరేణివ్యాప్తంగా బీఎంఎస్ మినహా నాలుగు జాతీయ కార్మిక సంఘాలతో పాటు ఇతర సంఘాలు కూడా టోకెన్ సమ్మె చేయనున్నాయి. ఈ మేరకు జాతీయ కార్మిక సంఘాలు యాజమాన్యానికి నోటీసులు సైతం జారీ ఇచ్చాయి.



### - ఇవీ డిమాండ్లు..

సమ్మెకు మరో ఆరు రోజుల సమయం ఉండటంతో కార్మిక సంఘాల నేతలు గనుల వద్దకు కార్మికులను కూడగడుతున్నారు. డిమాండ్లు సాధించుకోక పోతే భవిష్యత్తులో ఉద్యోగ భద్రతతోపాటు వేతన సవరణకు ముప్పు వచ్చే పరిస్థితి ఉందంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ పరిశ్రమలను కేంద్రం ప్రైవేటుకు అప్పగిస్తున్నదని, వాటన్నింటిని అడ్డుకోవాల్సిన అవసరం ఉందంటున్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం కార్మికులకు భద్రత లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నూతన గనులను ఎలాంటి వేలం లేకుండా సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆదాయపు పన్ను మినహాయింపు కోరుతున్నారు. ఆర్థిక ప్రయోజనాలపై చెల్లించే ఆదాయపు పన్నును యాజమాన్యమే భరించాలని, సొంత ఇంటి పథకం అమలు చేయాలంటున్నారు. సింగరేణిపై ప్రైవేటీకరణ ప్రభావం ఉండకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

### - బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం..

సింగరేణీయుల ఒకరోజు సమ్మె బొగ్గు ఉత్పత్తిపై ప్రభావం చూపనున్నది. గత ఏప్రిల్‌లో సింగరేణి 93 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించింది. రానున్న నెలల్లో వంద శాతం ఉత్పత్తి సాధించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో సమ్మె రావడం సంస్థకు ఒకింత నష్టం చేకూర్చనున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 76 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేయాలని నిర్దేశించుకున్నది. మార్చిలో సంస్థ తక్కువగా బొగ్గు ఉత్పత్తి చేసింది. ఈ క్రమంలో సమ్మె రావడం సంస్థకు ఇబ్బంది కలిగించే విషయమే. సమ్మె విజయవంతం చేయాలని ఇప్పటికే సింగరేణి జేఏసీ సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్, గడ్డం క్రిష్ణ, నాగరాజు గోపాల్, మిర్యాల రాజిరెడ్డి, కే విశ్వనాథ్, మడ్డి ఎల్లా గౌడ్, కవ్వంపల్లి స్వామి, ఆరెల్లి పోషం, మాదన మహేష్, రంగు శ్రీను, గండి ప్రసాద్, బోగ సతీష్ బాబు, గుర్రం ప్రభుదాస్, ఉదయ భాను, చంద తిరుపతి కార్మికులను సమాయత్తం చేస్తున్నారు.

# రాణాల నిర్వహణకు నిధుల కొరత!

- అందని మెయింటెనెన్స్ నిధులు
- ఎస్ హెచ్ ఓల పై ఆర్థిక భారం
- సరెండర్ లీవ్, మెడికల్ బిల్స్ సైతం..
- చొరవ చూపుతుందని పోలీసు అధికారుల సంఘంపై ఆశ

అక్షరదర్బార్, భూపాలపల్లి క్రైమ్: తెలంగాణ పోలీసులకు దేశంలో నెంబర్ వన్ అనే పేరు ఉంది. శాంతి భద్రతల పరిరక్షణలో తమదైన ప్రత్యేకతను చాటుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పోలీసు వ్యవస్థను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో పోలీసు శాఖకు ఆధునాతన వాహనాలను సమకూర్చింది. పోలీసు స్టేషన్ల నిర్వహణకు నెల నెలా నిధులు కేటాయించేందుకు నిర్ణయించింది. స్థాయిని బట్టి ప్రతి నెల ఒక్కో పోలీస్ స్టేషన్ కు రూ.25వేల నుంచి రూ.75 వేల వరకు ఇవ్వటానికి ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు నిధులు రావడంతో పోలీసు స్టేషన్ల నిర్వహణలో ముఖ్యంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ వో)లు ఊపిరిపీల్చుకున్నారు. కాగితాల కొనుగోలు నుంచి మొదలుకొని తమ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే వీఐపీల పర్యటనల బందోబస్తుకు అయ్యే ఖర్చుల నుంచి విముక్తి లభించడంతో ఉపశమనం పొందారు. అయితే గత




జనవరి నుంచి పోలీసు స్టేషన్ల నిర్వహణకు నెల నెలా ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆగిపోయినట్లు తెలిసింది. దీంతో పోలీసు స్టేషన్ల నిర్వహణ ఎస్ హెచ్ ఓలకు ఆర్థిక భారంగా మారినట్లు తెలుస్తుంది. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం.

## ఎస్ హెచ్ ఓలకు భారంగా..

**ప్రధానంగా భూపాలపల్లి వంటి జిల్లాలో అత్యధిక పోలీస్ స్టేషన్లలో ఎస్ హెచ్ ఓలుగా ఎస్సైలు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ నిర్వహణ కోసం నెల నెలా రూ.25 వేలు ప్రభుత్వం నుంచి వచ్చే రాణాలే ఎక్కువగా ఉన్నట్లు తెలిసింది. నెల నెల నిర్వహణ కోసం వచ్చే నిధులు రాకపోవడంతో కొద్ది నెలల నుంచి పోలీసు స్టేషన్ల నిర్వహణ ఎస్హెచ్ఓ లకు సమస్యగా మారినట్లు తెలుస్తుంది. స్టేషన్ నిర్వహణ ఖర్చులతో పాటు తమ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగే వీఐపీల పర్యటన బందోబస్తుకు అయ్యే ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటం వల్ల ఎస్ హెచ్ ఓల జేబులు లూటీ అవుతున్నట్లు సమాచారం. స్టేషన్ నిర్వహణ కోసం వస్తువుల కొనుగోలుకు సొంత డబ్బు వెచ్చించాల్సి వస్తుందని ఎస్ హెచ్ ఓలు వాపోతున్నట్లు తెలిసింది. అంతేకాదు పోలీసుల సరెండర్ లీవ్ లు, మెడికల్ బిల్స్ కూడా పెండింగ్ లో ఉన్నట్లు సమాచారం. ఈ సమస్యల పరిష్కారంలో పోలీసు సంఘం నాయకులు సర్వ చూపాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది.**


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915